ప్రజాశక్తి

మంగళవారం 13 మే 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

శయన బుద్ధ ప్రాజెక్టు పూర్తికి కృషి

మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి - ఘంటసాల : కేంద్ర సహకారంతో శయన బుద్ధ ప్రాజెక్టు నిర్మాణానికి కషి చేస్తామని రాష్ట్ర సాంస్కతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్, మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి తెలిపారు. రాష్ట్ర సజనాత్మక సంస్కతి సమితి, భాష సాంస్కతిక శాఖ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా ఘంటసాలలోని శయన బుద్ధ ప్రాజెక్టు ప్రాంగణంలో సోమవారం బుద్ధ జయంతి మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బౌద్ధ సాహితీ చారిత్రిక సదస్సును మంత్రి కందుల దుర్గేష్, ఎంపి వల్లభనేని బాలశౌరి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తొలుత బుద్ధ జయంతి సందర్భంగా ఘంటసాల ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం బౌద్ధ స్తూపం వద్ద అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి, ఎంపి మాట్లాడుతూ నిర్మాణ దశలో ఆగిపోయిన శయన బుద్ధ ప్రాజెక్టు పూర్తి చేయడానికి, ఘంటసాల బౌద్ధ మ్యూజియం, శయన బుద్ధ విగ్రహం, గ్రంథాలయంతోపాటు అసంపూర్తిగా ఉన్న భవన సముదాయం పూర్తి చేసేందుకు కషి చేస్తామన్నారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ జిల్లాలో ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన ఘంటసాలకు పూర్వవైభవం తీసుకురావడానికి తన వంతు కషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లాలో ముఖ్యంగా రెండు ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అందులో ఒకటి మంగినపూడి బీచ్ కాగా,రెండోది బౌద్ధ క్షేత్రమైన ఘంటసాల అన్నారు. బుద్ధ ప్రాజెక్టుకు గొర్రెపాటి రఘునాథ్ బాబు తన రెండెకరాల సొంత భూమి కేటాయించడం అభినందనీయమన్నారు. మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ అందరికీ 2,569వ బుద్ధ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. 2017లో బుద్ధ జయంతి ఉత్సవాలను ఘంటసాలలో ఘనంగా నిర్వహించామన్నారు. ఘంటసాలకు 2 వేల సంవత్సరాల ఘనమైన చరిత్ర ఉందన్నారు. మహోన్నత ప్రాంతంగా వెలుగొందిందన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, మాజీ రాజ్యసభ సభ్యులు కనక మేడల రవీంద్ర బాబు, అవనిగడ్డ డిఎస్‌పి విద్య శ్రీ, బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు.

జయంతి ఉత్సవాల్లో మంత్రి దుర్గేష్, ఎంపి బాలశౌరి; మాట్లాడుతున్న ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ (అంతర్‌చిత్రం)

విజయవాడ, మచిలీపట్నంలో జరిగిన ఉపాధ్యాయుల ధర్నాల్లో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్, అధ్యక్షులు వెంకటేశ్వర్లు

ప్రభుత్వ విద్య పరిరక్షణకు ఉద్యమం ఉధృతం

- యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రసాద్
- బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్‌కు డిమాండ్
- విజయవాడ, మచిలీపట్నంలో ఉపాధ్యాయుల ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్, కలెక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వ పాఠశాలల విద్యా వ్యవస్థ పరిరక్షణకు ఎంతటి ఉద్యమానికైనా సిద్ధమేనని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.కెఎస్ఎన్ ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఉపాధ్యాయుల సమస్యలపై ఈనెల 15లోగా ప్రభుత్వం స్పందించకుంటే విద్యాభవన్‌ను ముట్టడిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం జీఓ 117 రద్దు చేసి దానిస్థానే కొత్త జీఓ విడుదల చేయడం ద్వారా పాఠశాలలను పున:వ్యవస్థీకరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూలు వెంటనే విడుదల చేయాలని, 2021 తర్వాత రెండుసార్లు రేషనలైజేషన్‌కు గురైన టీచర్లకు అదనపు పాయింట్లు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. యుటిఎఫ్ ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కమిటీల ఆధ్వర్యాన సోమవారం విజయవాడ ధర్నాచౌక్, మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నా చౌక్‌ల వద్ద ఉపాధ్యాయులు తమ సమస్యలు పరిష్కారం కోరుతూ ధర్నాలు నిర్వహించారు. ఎండను సైతం లెక్క చేయకుండా ఆయా జిల్లాల నలుమూలల నుండి ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలివచ్చి నిరసన తెలిపారు. ఈ ధర్నాల్లో ప్రసాద్, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠశాలల పునర్వ్యవస్థీకరణ నెలకొన్న గందరగోళానికి తెరదించాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వం 3, 4, 5 తరగతుల విలీనం, జిఓ 117 పేరుతో సర్దుబాటు ప్రక్రియ చేపట్టి ఉపాధ్యాయుల సంఖ్య తగ్గించి పనిభారం పెంచిందన్నారు. దీనివల్ల 10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి తరలిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ జిఓను రద్దు చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలంగా తయారు చేస్తామని ప్రస్తుత కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ హామీకి విరుద్ధంగా గత ప్రభుత్వ బాటలోనే ప్రయాణించడం విచారకరమన్నారు. మోడల్ ప్రైమరీ స్కూళ్లకు ప్రాధాన్యమిస్తూ ఫౌండేషన్, బేసిక్ ప్రైమరీ స్కూళ్లను నిర్వీర్యం చేస్తున్నారని, ఈ వైఖరి విద్యారంగానికి తీవ్ర నష్టం చేకూరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగు మీడియం లేకుండా చేయాలనే ప్రయత్నాన్ని విరమించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్ కుమార్, కె.ఎ.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ యుపి పాఠశాలలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల ప్రధాన కార్యదర్శులు ఏ సుందరయ్య, బి.కనకరావు మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో మిగులు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను హైస్కూల్‌లోనే కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమాల్లో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, ఎమ్‌డి.షౌకత్ హుస్సేన్, ఆయా జిల్లాల గౌరవాధ్యక్షుడు మచ్చా శ్రీనివాస్, జె.లెనిన్‌బాబు, ఆయా జిల్లాల నాయకులు ఎం కృష్ణయ్య, నీలం ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎన్‌టిఆర్ జిల్లా డిఆర్ఒ లక్ష్మీనరసింహులుకు, డిఇఒ సూరిబాబుకు, కృష్ణాజిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మకు, డిఇఒ పి.వి.జె.రామారావులకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు.

మచిలీపట్నంలో ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మకు వినతిపత్రం ఇస్తున్న నేతలు

జెవివి ఉమ్మడి కృష్ణాజిల్లా పూర్వాధ్యక్షులు, రిటైర్డు ప్రిన్సిపాల్

మహబాషా మృతి

పలువురు నేతలు, ప్రముఖుల నివాళి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జన విజ్ఞాన వేదిక ఉమ్మడి కష్ణాజిల్లా పూర్వాధ్యక్షులు, రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత, డాక్టర్ జాకీర్ హుస్సేన్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎస్.మహబాషా (70) సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో నివాసం ఉంటున్న ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లోని తన కుమార్తె వద్ద ఉంటూ ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచారు. ఆయన స్వగ్రామం ఎన్‌టిఆర్ జిల్లా

(మిగతా 2లో)

ఎస్.మహబాషా భౌతికకాయంపై పతాకాన్ని కప్పి నివాళులర్పిస్తున్న జెవివి నాయకులు

అపరిష్కృతంగా రెవెన్యూ సమస్యలు

'వేదిక'లో ఫిర్యాదుల వెల్లువ

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

"భూముల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, సర్వేలో లోపాలు తదితర సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళుతున్నాం. రెవెన్యూ అధికారులే కొన్నిచోట్ల అక్రమాలకు ఊతమిస్తున్నారు. గ్రామ సభల్లో రెవెన్యూ సమస్యలు వివరించినా సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగానే మిగిలిపోతున్నాయి" అని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మచిలీపట్నంలోని కృష్ణాజిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేధిక (మీ కోసం)లో పలువురు రెవెన్యూ సమస్యలపై వినతులు అందించారు.

చల్లపల్లి మండలం లక్ష్మీపురం ఎస్సైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాన్ని ఆపాలని గతంలో కోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని, ఆ భూముల్లో కొన్నేళ్లుగా నిర్మాణాన్ని నిలిపివేసి తిరిగి ప్రారంభించారని రెవెన్యూ అధికారులకు చెప్పినా స్పందించడం లేదని, వెంటనే అక్రమ నిర్మాణాన్ని ఆపాలని లక్ష్మీపురంనకు చెందిన కాకి బాబూరావు అధికారులకు వినతిపత్రం అందించారు. మచిలీపట్నం మండలం చిలకలపూడిలోని చలమలశెట్టి ఆనంద్‌కు చెందిన 3.30 ఎకరాల భూమిలో 50 సెంట్లను రెవెన్యూ అధికారులు ఆన్‌లైన్‌లో ఇతరుల పేరుతో మార్చారని ఆనంద్ సోదరుడు మురళీకృష్ణ వాపోయారు. ఉంగుటూరు మండలం ఆత్కూరులోని 21 సెంట్ల భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించలేదని, రెండేళ్లుగా తిరుగుతున్నా సమస్య పరిష్కారం అవ్వడం లేదని ఆ గ్రామానికి చెందిన కాట్రగడ్డ శ్రీవినయ్ అధికారులకు తెలిపారు. తోట్లవల్లూరు మండలం పెనమకూరులో డ్రయిన్‌ను ఆక్రమించి అక్రమంగా నిర్మించిన కట్టడం కారణంగా రోడ్డుకు మార్జిన్‌లేక ఆ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని ఆ గ్రామానికి చెందిన ఎన్.సతీష్ కోరారు.

ప్లాటు, ఇళ్ల స్థలం ఇవ్వండి

2018లో టిడ్కో గృహానికి తన భార్య జె.వీరకుమారి పేరుతో రూ.50 వేలు కట్టినా ప్లాట్ కేటాయించలేదని, వెంటనే ప్లాట్ ఇవ్వాలని, లేకుంటే తాను చెల్లించిన నగదును తిరిగి ఇవ్వాలని మచిలీపట్నం నాలుగో డివిజన్‌కు చెందిన జె.రామకృష్ణ అధికారులను కోరారు. ఉయ్యూరు మండలం కలవపాముల పంచాయతీలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో తనకు ప్లాట్ 233 కేటాయించారని, ఇల్లు నిర్మించుకోవడానికి ప్లాట్ చూపాలని అడిగినా అధికారులు స్పందించడం లేదని ఆ గ్రామానికి చెందిన మాతంగి బేబీ

(మిగతా 2లో)

వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన నాంచారమ్మ

సిపి కార్యాలయంలో 77 ఫిర్యాదులు స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ డిసిపి ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి సోమవారం నగరంలోని పోలీసు కమిషనర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 77 ఫిర్యాదులను స్వీకరించారు. భాదితులతో మాట్లాడటంతోపాటు వికలాంగులు, వద్దుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలవి 40తోపాటు మొత్తం 77 ఫిర్యాదులు స్వీకరించారు.

మొదటిపేజీ తరువాయి

మహబాషా మృతి

కంచికచర్ల. ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో అందరికీ సుపరిచితులైన మహబాషా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడారు. సైన్స్ ప్రాధాన్యతపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అక్షర భారతి కార్యక్రమంలో ఎంతోమంది వయోజనులకు విద్యనందించారు. ఎయిడ్స్ నివారణకు పలు అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు. జాకీర్ హుస్సేన్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్ధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి వారిలో స్ఫూర్తిని నింపారు. తెలుగు భాషాభివద్ధికి కషి చేశారు. మంచి వక్తగా పేరుపొందిన మహబాషా ఏ వేదిక మీదైనా "దేశమును ప్రేమించుమన్నా, మంచి అన్నది పెంచుమన్నా, దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్" అంటూ గురజాడ అప్పారావును గుర్తుచేసుకుని తన ప్రసంగాన్ని ప్రారంభించేవారు.

జెవివి నేతలు, పలువురు ప్రముఖులు నివాళి

ఇబ్రహీంపట్నంలోని స్వగృహం వద్ద ఉంచిన మహబాషా భౌతిక కాయంపై జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు డాక్టర్ మామిడి సీతారామారావు, రాష్ట్ర నాయకులు కె.శ్రీనివాస్, వెలగా శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మురళీమోహన్, ఎల్.గంగాధర్ తదితరులు జెవివి పతాకాన్ని కప్పారు. ఆయనకు ఘన నివాళులర్పించారు. ఆయన మృతికి తీవ్ర సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు సిహెచ్.శోభన్ కుమార్, పి.కామేశ్వర రావు, వి.శివప్రసాద్, షేక్ ఇమామ్, కె.ఎస్.భానుప్రసాద్, షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొని నివాళులర్పించారు. ఇంకా పలువరు ప్రముఖులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మహబాషా మతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని పేర్కొన్నారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. విద్యారంగానికి, తెలుగు భాషా ఉద్యమానికి, జనవిజ్ఞాన వేదిక ఉద్యమానికి తీరనిలోటని పేర్కొన్నారు. అనంతరం కంచికచర్లలో అంత్యక్రియలు నిర్వహించారు.

సిపిఎం సంతాపం

మహబాషా మృతికి సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్ సంతాపం తెలిపారు. సుదీర్ఘ కాలం ఉపాధ్యాయుడిగా, కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉన్నత సేవలు అందించారని, సమాజం పట్ల బాధ్యత వ్యవహరిస్తూ మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా, సైన్స్ వ్యాప్తికి విస్తృతంగా ప్రచారం నిర్వహించారని కొనియాడారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అపరిష్కృతంగా రెవెన్యూ సదస్సులు

సూర్యకుమారి ఆవేదన వ్యక్తం చేశారు.

విలపించ్ఛన్

నడుం ఒంగిపోయి, చేతి కర్ర ఊతంతోనే నాలుగడుగులు వేయగలుగుతున్న 85 ఏళ్లకుపైగా ఉన్న వృద్ధురాలు తన గోడు చెప్పుకోవడానికి మనమరాలు సాయంతో 60 కిలో మీటర్లు ప్రయాణించి మచిలీపట్నం కలెక్టరేట్‌కు వచ్చింది. భర్త చనిపోయి మూడేళ్లయిందని, ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయలేదని కన్నీరు పెట్టుకుంది. దీనికి సంబంధించి వృద్ధురాలు కథనం ఇలా ఉంది... నాగాయలంక మండలం దిండి గ్రామానికి చెందిన కాళంగి నాంచారమ్మ భర్త నాగేంద్రం మూడేళ్ల క్రితం మరణించాడు. నాగేంద్రంనకు ఇచ్చిన పింఛన్‌ను తనపేరుతో మంజూరు చేయాలని గ్రామ సచివాలయం, నాగాయలంకలోని ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాల్లో ఆ వృద్ధురాలు పలుమార్లు దరఖాస్తు చేసుకుంది. అయినా ఎవరూ స్పందించలేదు. ఈక్రమంలోనే తాను ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, ఆరోగ్యం సహకరించక ఇబ్బందులు పడుతున్నానని, వెంటనే పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా అధికారులకు వినతిపత్రం అందించింది. పేదరికం, వృద్ధాప్యం, వినికిడిలోపంతో బాధపడుతున్న తనకు వెంటనే పింఛన్ మంజూరు చేయాలని నాంచారమ్మ కోరింది.

ఆలకించారు.. ఆపన్నహస్తం అందించారు..

ఆనందబాష్పాలతో కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన వికలాంగుడు

ప్రజాశక్తి-విజయవాడ : వికలాంగుడి వద్దకే వెళ్ళి సమస్యను ఆలకించి పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని గంటలోపే అమలుచేసి ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మానవత్వాన్ని చాటుకున్నారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణంలో అనుకోని సంఘటన జరిగింది. అగ్ని ప్రమాదాలు జరిగే సమయంలో పౌరులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎలా ఉండాలి అనే అంశంపై నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని ముగించుకుని తిరువూరు పర్యటనకు బయలుదేరుతున్న సమయంలో కలెక్టర్ లక్ష్మీశ చూపులు తనవైపు దీనంగా చూస్తున్న వికలాంగుడివైపు పడ్డాయి. ఆయనకు రెండు కాళ్లు పనిచేసే స్థితిలో లేవు. కలెక్టర్ వద్దకు నేరుగా వచ్చి సమస్యనూ చెప్పుకోలేని దీనస్థితి. దీంతో కలెక్టరే స్వయంగా దివ్యాంగుడు కూర్చున్న చోటికి వెళ్లారు. మోకాళ్ళపై కూర్చున్నారు. ఆ వికలాంగుడిని చిరునవ్వుతో పలకరించి వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ వద్ద వికలాంగుడు కన్నీటి పర్యంతమయ్యాడు. విజయవాడ పటమట 10వ డివిజన్‌కు చెందిన గద్దె తంబి తన చేతిలో ఉన్న ఆధార్ కార్డు, తన వికలాంగత్వాన్ని నిర్ధారణ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రి ఇచ్చిన ధ్రువీకరణ పత్రం కలెక్టర్‌కు చూపిస్తూ తనకు ఉపాధి ఏమీ లేదని, నడవలేని స్థితిలో ఉన్నానని తనకు ట్రై సైకిల్ సమకూరిస్తే దాంతో జీవిస్తానని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ను అభ్యర్థించారు. కలెక్టర్ ఆ వికలాంగుడు ఇచ్చిన పత్రాలను పరిశీలించి, గంటలోనే దివ్యాంగ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కామరాజు మూడు చక్రాల వాహనాన్ని సమకూర్చగా.. జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీనరసింహం గద్దె తంబికి అందజేశారు.

విఎంసిలో 13 ఫిర్యాదుల స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ : విఎంసి ప్రధాన కార్యాలయంతో పాటు ఆయా సర్కిల్స్ కార్యాలయాల్లో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం జరిగింది. విఎంసిలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ ధ్యానచంద్ర 13 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ప్రాజెక్ట్. డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సజన, సూపరిండెంటింగ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ కష్ణ నాయక్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, బయాలజీస్ట్ సూర్య కుమార్ పాల్గొన్నారు.

కలెక్టరేట్లో 100 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం పాల్గొని 100 అర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించిన అర్జీలను కలెక్టరేట్లో అధికారులు స్వీకరించారు.

స్టాండింగ్ కమిటీలో అన్నీ ఆమోదమే !

డ్రైవర్ పోస్టుల భర్తీ అంశం వాయిదా

ప్రజాశక్తి - విజయవాడ : నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ అధ్యక్షతన సోమవారం స్టాండింగ్ కమిటీ (స్థాయి సంఘం) సమావేశం జరిగింది. మొత్తం 45 అంశాలలో ఒకటి రెండు అంశాలు మినహా అన్ని అంశాలను స్థాయి సంఘం సమావేశం ఆమోదించింది. ఖాళీగా ఉన్న 78 డ్రైవర్ పోస్టులను (లైట్ వెహికల్) రూల్ ఆఫ్ రిజర్వేషన్ (ఆర్ఒఆర్) అనుసరించి రోస్టర్ పాయింట్ ఆధారంగా భర్తీ చేయాల్సిన 28 మందితో కూడిన ప్యానల్ లిస్టును స్థాయి సంఘం పరిశీలించాలంటూ వాయిదా వేసింది. విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన మూడు మెటర్నిటీ (మాతా శిశు రక్షణ) కేంద్రాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో వైద్యసేవలు అందించాల్సిన 14 మంది వైద్య సిబ్బంది ఉద్యోగ కాల పరిమితి మరో ఏడాది పొడిగించాల్సిన అంశాన్ని కూడా వాయిదా వేసింది. విఎంసిలోని ఆయుర్వేదిక్, యునానీ ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ పద్ధతిపై పని చేస్తున్న 10 మంది డాక్టర్ల మరో ఏడాది వచ్చే ఏడాది మార్చి 31 వరకు కాల పరిమితం పొడిగింపు అంశం ఆమోదం పొందింది. రూ. ఐదు లక్షల లోపు సర్కిల్-2 పరిధిలో గడిచిన ఆర్థిక సంవత్సరంలో పరిపాలనా ఆమోదం పొంది, నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 288 పనులకు ఆమోదం తెలిపింది. 59వ డివిజన్ అజిత్ సింగ్‌నగర్ రామానగర్ ఇఎల్ఎస్ఆర్ నుంచి బయో-మెథనైషన్ రోడ్డు వరకు రూ.44.62 లక్షలతో బిటి రోడ్డు వేయాలని తీర్మానించింది.

Union Bank of India — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1) మెస్సర్స్ రామకృష్ణ ట్రేడింగ్, ప్రొ శ్రీ సికటపు రామకృష్ణ, డి.నెం:41-23/5-42, గంగానమ్మ గుడి రోడ్డు, కృష్ణలంక, విజయవాడ-520013. **2) శ్రీ మోటూరి రవి కుమార్,** తండ్రి: ఎం.సత్యనారాయణ, డి.నెం: 54-14/1, పి.నెం.9, రోడ్డు నెంబర్ 11/ఏ, భారతి నగర్, విజయవాడ-520008.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ మోటూరి రవి కుమార్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.14-05-2019** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.10-12-2024** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 14-05-2019** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
గుంటూరు జిల్లా, సంగం జాగర్లమూడి, తెనాలి మండలం, ఆర్.ఎస్.నెం.128/బి2, 1085 చ.గ.ల గ్రామకంఠం ఇంటి స్థలంలో అసంపూర్తిగా నిర్మించిన నివాస ఇల్లు శ్రీ మోటూరి రవి కుమార్, తండ్రి: ఎం.సత్యనారాయణ గారికి చెందినది. హద్దులు **ఉత్తరం:** కొత్త వెంకట రామయ్య & ఇతరుల స్థలం, **దక్షిణం:** గల్లీ బజారు, **తూర్పు:** గల్లీ బజారు, **పడమర:** పగడాల గురవయ్య గారి పై కప్పు నీరు పడే స్థలం.

తేది: 08-05-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బహిరంగ ప్రకటన

కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, కె. కొత్తపాలెం గ్రామానికి చెందిన మత్తి భవాని, భర్త : రాంప్రసాద్ గారికి సర్వే నెం. 607/2లో 1.00 అనగా ఒక ఎకరం మెట్ట భూమి కలదు. వారు మా కె.కొత్తపాలెం పిఎసిఎస్ నుండి రైతునేస్తం లోనుకు దరఖాస్తు చేసుకొని యున్నారు. కొక్కిలిగడ్డ రెవెన్యూ విలేజ్ ఆర్.ఎస్.నెం. 607/2లో 1.00 అనగా ఒక ఎకరంపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల కె.కొత్తపాలెం పిఎసిఎస్ నందు మీ అభిప్రాయాలు తెలుపగలరు.

ఇట్లు
తుటారం వెంకట నాగమల్లేశ్వరరావు,
సి.ఇ.ఓ. కె.కొత్తపాలెం పిఎసిఎస్ లిమిటెడ్.,
మోపిదేవి మండలం, కృష్ణాజిల్లా.
ఫోన్ : 9100394969

SSC మార్క్స్ మెమో పోయినది

ఉయ్యూరు మండలం, ఉయ్యూరు గ్రామము, డోర్ నెం: 8-216, రు గల వాస్తవ్యులు, జంపాన పరశు రామయ్య గారి కుమారుడు జంపాన విజయ్ కుమార్, వయస్సు 20 సంవత్సరములు,

నేను పదవ తరగతి చదివియున్నాను. నా పదవ తరగతి ORIGINAL MARKS MEMO జిరాక్స్ నిమిత్తం మా ఇంటి వద్ద నుండి బయలు దేరి ఉయ్యూరు సెంటర్ కు వెళ్ళుచుండగా మార్గం మధ్యలో నా యొక్క ORIGINAL S.S.C MARKS MEMO ఎక్కడో జారి పడిపోయినది. వచ్చిన మార్గమంతా వెతికి చూసాను దొరకలేదు. చుట్టుప్రక్కల వారిని విచారించాను. దయచేసి నా యొక్క ORIGINAL S.S.C MARKS MEMO వెతికి ఇప్పించవలసినదిగా కోరుచున్నాను.

S.S.C ROLL NUMBER:-2213608201
CELL NO:- 9000866902

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, నిడమానూరు గ్రామం కాపురస్తులు నిమ్మగడ్డ రామకృష్ణ తండ్రి నిమ్మగడ్డ రంగారావు గారు వయసు 71 సంవత్సరాలు, ఇచ్చిన సంజాయిషీ ఏమనగా ది.08-12-2004 వ తేదీన ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీస్‌లో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు నం: 7682/2004 రు, బ్యాగ్ లో పెట్టుకుని ది.12-05-2025 న ఇబ్రహీంపట్నం బండి పై వెళ్తుండగా స్థిర ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు ఉన్న బ్యాగు పోయినది. వాటి నిమిత్తం ఎంత వెతికినా ఆచూకీ దొరకలేదు. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ ను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.

నిమ్మగడ్డ రామకృష్ణ, తండ్రి :నిమ్మగడ్డ రంగారావు
డోర్ నెంబర్: **2-186,** ప్లాట్.నెం: **401,**
సిఎంఆర్ రెసిడెన్సి, నిడమానూరు,
విజయవాడ రూరల్ ఎన్టీఆర్ జిల్లా.
సెల్: **91 94909 65300**

CHANGE OF SURNAME

I, **TARIGOPULA SPURTHY** (Old Name), W/o. **TARIGOPULA SRI RAVINDRA PRASAD**, resident of D.No: 8-178, Kakatiya Nagar, Nandigama, NTR Dst. - 521185, A.P. I have changed my surname as **SPURTHY KAPA** (New Name), W/o. **TARIGOPULA SRI RAVINDRA PRASAD**. Hereafter my name is known as **SPURTHY KAPA** (New Name), W/o. **TARIGOPULA SRI RAVINDRA PRASAD**.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD.
O.S.No.5166 of 2023

Between:
Union Bank of India,
[A Govt. of India undertaking] [formerly] Andhra Bank Credit card Division rep. by its, Senior Manager Koti, Sultan Bazar, Hyderabad.
...Plaintiff.

And

Mr.D. Trinadh Kumar,S/o Mr.D.Subbarao, Aged53yrs, Occ:Business, D.no.8-231/4,SF1, Deepika Residency, Srinivasnagar, Opp; VRS Engg College, Tadigadapa, Vijayawada-07.
Or
Smt.Jayasree Dama, W/o Mr. D.Trinadh Kumar, Aged43yrs, Oocc:House wife, D.no.8-231/4,SF1, Deepika Residency, Srinivasnagar, Opp; VRS Engg College, Tadigadapa, Vijayawada-07 E-mail: trinadh.varama09@gmail.com
...Defendant.

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No.5166 of 2023 on the file of Hon'ble XXII Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs.1,38,304.33 pertaining to your credit card no.6528-63xx-xxxx-7001. You are therefore directed to appear in person or through Advocate on **03-07-2025** at **10.30** a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]

M.V.NAGARAJ
V.V.S.ANNARAM
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18, Chikkadapalli, Hyderabad.
Cell:98496-66587

20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

ఉంగుటూరు మండలంలో...

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఈనెల 20 జరుగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వరావు అన్నారు. సోమవారం ఉంగుటూరు ప్రజాసంఘాల కార్యాలయంలో సిఐటియు మండల కార్యదర్శి కే రామరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్సను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలనే అన్నారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టీవి లక్ష్మణస్వామి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలు కొనే స్థితిలో ప్రభుత్వం లేదని, రాష్ట్రంలో కౌలు రైతులు పోరాడి సాధించుకున్న కౌలు దారీ చట్టం అమలు కోసం ఈ నెల 20 న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, ఆశ, మధ్యాహ్న భోజన పథకం సంఘాల నాయకులు వెంకటేశ్వరరావు, రాజారావు, సలీం, సాంబశివరావు, సుబ్బారెడ్డి, టివి రామ్మోహన్ రావు, కోటేశ్వరమ్మ, మహాభూబీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు : గ్రామ పంచాయతీ కార్మికుల కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాజేష్ అన్నారు. సోమవారం గండిగుంట గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నోటీసు పంచాయతీ అధికారికి అందజేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ రంగమ్మ బి శ్రీను కే సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి - పామర్రు : కార్మిక సమస్యల పరిష్కారానికై ఈనెల 20న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు టి. చంద్రపాల్ అన్నారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో వివిధ కార్మిక సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. పామర్రు మండల సిపిఎం కార్యదర్శి ఒడుగు గంగాధర ప్రసాద్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వేము పెదబాబు, కెవిపిఎస్ జిల్లా నాయకులు ముళ్ళపూడి విల్సన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గుడివాడ : దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెకు సంబంధించిన బుక్ లెట్‌ను ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక సుందరయ్య భవనంలో సోమవారం జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, ఐద్వా కార్యదర్శి పి రజిని, కార్మికులు ఎల్ సురేంద్ర, పి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పామర్రు మండలంలో...

ఉయ్యూరులో...

గుడివాడలో...

మట్టి ట్రాక్టర్ బోల్తా: వ్యక్తి దుర్మరణం


నరసింహ స్వామి

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలంలోని మల్లవోలు గ్రామంలో మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ బోల్తాపడి ఓ యువకుడు మృతిచెందాడు. మల్లవోలు పంచాయితీ పరిధిలోని ముదిరాజు పాలెం గ్రామానికి చెందిన యువకుడు పూల నరసింహ స్వామి (29) రాయవరం నుంచి మల్లవోలు శివారు చటారిపాలెంకు మట్టి తోలుతుండగా అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా కొట్టింది. ప్రమాదంలో గాయపడిన నరసింహ స్వామిని మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగానే ప్రాణాలు విడిచాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గూడూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - గుడివాడ : వ్యభిచార గృహంపై దాడి చేసి ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన సంఘటన గుడివాడ తాలూకా పోలీసు స్టేషను పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. తాలూకా ఎస్ఐ నంబూరు చంటిబాబు కథనం ప్రకారం గుడివాడ రూరల్ మండలం వలివర్తిపాడు గ్రామ పరిధిలో గల అరుంధతి కాలనీలో ఒక గృహంలో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు గృహంపై దాడిచేసి వ్యభిచార గృహ నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరపరచగా ముద్దాయిలకు 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ చంటిబాబు తెలిపారు.

పోలీసుల తీరుపై నిరసన

ప్రజాశక్తి-గన్నవరం : మాజీ మహిళ మంత్రి విడుదల రజినిపట్ల సిఐ దురుసుగా ప్రవర్తించడంపై సోమ వారం గన్నవరం లోని వైస్సార్సీపీ శ్రేణులు, కార్యకర్తలు ప్లేకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ 11 నెలల కాలంలో మహిళలకు రక్షణ లేదన్నారు. వైసిపి వార్డ్ మెంబర్ రత్నమాల, వైస్సార్సీపీ మైనార్టీ రాష్ట్ర నాయ కులు చిన మస్తాన్, కాట్రూ ధర్మరావు జయ లక్ష్మి పాల్గొన్నారు.

వడగాల్పులపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : వచ్చే మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వేసవి వడగాలుల దష్ట్యా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కలెక్టరేట్లోని వారి చాంబర్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చే మూడవ శనివారం స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా బీట్ ద హీట్‌వేసవి వడగాలుల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలు ప్రజలందరికీ వివరించాలన్నారు. వడగాలుల వలన ఏ ఒక్కరూ చనిపోరాదన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆ రోజున గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో స్వయం సహాయక సంఘాల మహిళలు, ఉపాధి హామీ శ్రామికులు, గ్రామపంచాయతీల పారిశుధ్య కార్మికులు తదితరులతో సమావేశం నిర్వహించి వారికి వేసవి వడగాలుల దష్ట్యా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు వివరించాలన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను కూడా సిద్ధం చేసి ఆ రోజున ప్రజలందరికీ పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా డి ఆర్ డి ఏ పీడీలు శివప్రసాద్, హరిహరనాథ్, డిఎంహెచ్వో డాక్టర్ శర్మిష్ఠ, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

పుష్కరిణి ప్రారంభిస్తున్న ఎంపీ, మాజీ ఎంపీలు

అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయం : ఎంపి

ప్రజాశక్తి-ఘంటసాల : గ్రామస్థుల సహకారంతో అభివద్ధి చేయటం శుభ పరిణామమని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తాడేపల్లి గ్రామంలో పల్లె పుష్కరిణి కార్యక్రమంలో భాగంగా మొవ్వ మోహన వెంకట కిషోర్ (నాని), నూరపనేని రాజేష్, మైనేని వెంకటేశ్వరరావు సహకారంతో టీడీపీ నాయకులు పరుచూరి సుబాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో తాడేపల్లిలోని చెరువు వద్ద ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్, ఇతర అభివద్ధి పనులు చేపట్టారు. స్వాగత ద్వారం వద్ద ఎంపీ వల్లభనేని బాలశౌరి, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ మాట్లాడుతూ చెరువును అత్యంత సుందరంగా తీర్చిదిద్దటం అభినందనీయమని అన్నారు. టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, సర్పంచ్ లు ముప్పనేని రవి ప్రససాద్, పైడిపాముల కష్ణకుమారి బెల్లంకొండ అమలేశ్వరరావు, గాజుల నాగ శ్రీనివాసరావు, ఎంపిటిసి తాటికొండ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు..

చెత్త సమస్య పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) : బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామంలో ఆర్ఎంబి రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగించాలని సిపిఎం నాయకుడు లెనిన్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో సేకరించిన చెత్త, వ్యర్ధాలను రోడ్డు పక్కన పారవేయడం వల్ల దుర్గంధం వస్తుందన్నారు. దుర్వానతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రోడ్డుపై నడవాలంటే భయం వేస్తుందన్నారు. వెంటనే మండల, పంచాయతీ అధికారులు స్పందించి ఈ సమస్య పరిష్కారం చేయాలని కోరారు.

ప్రజా వేదికతో సమస్యల పరిష్కారం : ఎంఎల్ఎ

అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న పామర్రు ఎమ్మెల్యే వర్ల

ప్రజాశక్తి - పామర్రు : ప్రజా సమ స్యల పరిష్కారానికి ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. మండల పరిధి కురుమద్దాలిలో సోమవారం స్థానిక కళ్యాణమండపంలో ప్రజా సమస్యలపై ప్రజావేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తానుఎన్నికలకు ముందు నియోజక వర్గంలోని గ్రామాలలో పల్లెబాట నిర్వహించినప్పుడు ప్రజల నుండి అనేక సమస్యలు తమ దష్టికి వచ్చాయన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి మొదటి అడుగుగా కురుమద్దాలిలో గ్రామ, మండల స్థాయి అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించామన్నారు. స్థానిక సమస్యలను అక్కడకక్కడే పరిష్కారం చూపాలి అనేది తమధ్యేయమన్నారు. గ్రామంలోని ఇండ్ల స్థలాలు రేషన్ కార్డుల పై తమకు ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవికాంత్, ఎండిఓ కె.జ్యోతి, మండల ఆర్ ఐ. రాము, జనసేన పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, తూర్పు కష్ణా ప్రాజెక్ట్ ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్ పాల్గొన్నారు.

ఆసుపత్రి ముందు సెక్యూరిటీ సిబ్బంది ధర్నా

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : జిల్లా సర్వజన ఆస్పత్రి ప్రాంగణంలో పనిచేసే సెక్యూరిటీ సూపర్వైజర్‌పై అంబులెన్స్ డ్రైవర్ దాడి చేయడంతో సెక్యూరిటీ సిబ్బంది ఆసుపత్రి ముందు ధర్నాకు దిగారు. సెక్యూరిటీ సూపర్వైజర్ ఎం వెంకటేశ్వరరావు పై దాడిని సెక్యూరిటీ సిబ్బంది తీవ్రంగా ఖండించారు. గతంలో ఇతర సిబ్బందిపై కూడా దాడి చేసిన పట్టించుకోలేదని సెక్యూరిటీ సిబ్బంది వాపోయారు. అప్పుడే చర్యలు తీసుకుంటే ఆగడాలకు అడ్డుకట్ట పడేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంబులెన్స్ డ్రైవర్ బత్రాజు రాంబాబుపై చర్యలు తీసుకునే వరకు విధులకు హాజరుకాబోమని చెప్పారు. ఈ మేరకు మచిలీపట్నం ప్రభు త్వ సర్వజన ఆస్పత్రి సూపరెంట్ ఆశాలతకు ఫిర్యాదు చేశారు.

టోపీలు పంపిణీ

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : నిత్యం ప్రజా సమస్యలపై అలుపెరగనీ పోరాటం చేసే జర్నలిస్టులకు వేసవి ఎండల దష్ట్యా జిల్లా సర్వజన ఆస్పత్రి ఉప పర్యవేక్షణ అధికారి భాను మూర్తి సోమవారం టోపీలు పంపిణీ చేశారు. పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మహిళపట్ల అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సిహెచ్ అవినాష్ తెలిపారు. మండలంలోని గరికపర్రు గ్రామ దళితవాడకు చెందిన ఓ మహిళపై అదే గ్రామానికి చెందిన వేమూరి కృష్ణబాబు అనే వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించడంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కృష్ణబాబుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

మాట్లాడుతున్న రాం ప్రదీప్

విజ్ఞానం, వినోదం కలయికతో వేసవి శిక్షణ

ప్రజాశక్తి - తిరువూరు : జనవిజ్ఞానవేదిక, తిరువూరు ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గత 15 రోజుల నుండి నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణా తరగతులకు 70 మందికి పైగా విద్యార్థులు హాజరవుతున్నారు. ఈ శిక్షణా తరగతుల్లో స్పోకెన్ ఇంగ్లీష్, లాజికల్ మ్యాథ్స్, మ్యాజిక్, సైన్స్ ప్రయోగాలు వంటి విషయాలు నేర్పించడంతో పాటు విద్యార్థులతో కథలు చెప్పించడం, ఆటలు ఆడించడం, చెస్ పోటీలు వంటి వినోదాత్మక అంశాలకు కూడా అవకాశం ఉండేలా ఉండటంతో విద్యార్థులు ఉత్సాహంగా హాజరవుతున్నారు. జనవిజ్ఞానవేదిక నాయకులు ఎల్.గంగాధర్, ఎం.హరికృష్ణ, ఎం.రాంప్రదీప్, కె.పాపారావు, మోదుగు సుధాకర్, డి.సుదర్శన్, ఎస్.జగన్మోహన్‌రావు, రిసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరిస్తున్నారు.

పూర్వ వైభవం దిశగా రీజినల్ సైన్స్ సెంటర్

ప్రజాశక్తి - భవానీపురం : విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు యువతలో వైజ్ఞానిక స్ఫూర్తిని కలిగించేందుకు విజయవాడ భవానీపురంలో 2005 నుంచి అందుబాటులో ఉన్న రీజినల్ సైన్స్ సెంటర్ (ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం) అభివృద్ధికి ఎంఎల్‌ఎ సుజనా చౌదరి కృషి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన మండలి ద్వారా నిర్వహించబడుతున్న ఈ విజ్ఞాన కేంద్రంలో క్రమం తప్పకుండా వర్క్‌షాప్‌లు, విద్యా కార్యక్రమాలు, సైన్స్, ప్లానిటోరియం ప్రదర్శనలు, గణిత విద్యపై అవగాహన కల్పిస్తున్నారు. ఇటీవల ఈ విజ్ఞాన కేంద్రంలో 34 కొత్త శాస్త్ర ప్రదర్శనలు ఏర్పాటు చేయబడ్డాయి. త్రీడీ థియేటర్, డిజిటల్ ప్లానిటోరియం, మ్యాజిక్, లైటింగ్‌తో కూడిన వాటర్ ఫౌంటెన్, సింథటిక్ స్పోర్ట్స్ సైన్స్ ఫెసిలిటీ, యువతలో అంతరిక్షం పట్ల అవగాహన పెంపొందించడానికి అంతరిక్ష ప్రదర్శనలు విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందుబాటులోకి తెచ్చేలా కృషి చేస్తున్నారు. ఎంఎల్ కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ సోమవారం రీజినల్ సైన్స్ సెంటర్ మెంబర్స్ క్రెటరీ అండ్ సిఇఒ ప్రొఫెసర్ కె.శరత్ కుమార్‌ను కలిశారు.

బైకు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : బైకు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మక్కపేట గ్రామ పరిధిలో చోటు చేసుకుంది. ఆ గ్రామానికి చెందిన గొల్ల నాగేశ్వరరావు (45) పంచాయతీ కార్యాలయంలో కొంతకాలంగా స్వీపర్‌గా పనిచేస్తున్నాడు. మధ్యాహ్నం సమయంలో అతను గోపినేని పాలెం రహదారి వైపు నడుచుకుంటూ వెళ్తుండగా చిల్లకల్లు వైపు నుంచి వేగంగా వచ్చిన బైకు అదుపుతప్పి నాగేశ్వరరావు ఢీ కొట్టింది. ఆ ఘటనలో నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరూ కుమారులున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎస్ఐ పి.ఉమామహేశ్వరావు దర్యాప్తు చేస్తున్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో 100 రోజుల పాటు జరిగే చలివేంద్రంలో భాగంగా సోమవారం తటవర్తి మహాలక్ష్మి 4వ నెల మాసికం సందర్భంగా కుమారులు రంగారావు, లీలా కృష్ణ సహకారంతో అన్నదానం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మానేపల్లి నాగ బ్రహ్మం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు పేరూరి నరసింహారావు, జిల్లా అధ్యక్షుడు యన్నాకుల రాంబాబు, ట్రెజరర్ కంభంపాటి రవి కుమార్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిన్నం సీతారామకృష్ణ ప్రసాద్, వరగాని రాజశేఖర్, యూత్ అధ్యక్షుడు చౌట రమేష్, సముద్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సిపిఎం వినతి

ప్రజాశక్తి - ఎ.కొండూరు :

తిరువూరులో జరిగిన ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఎ.కొండూరు మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఎ.కొండూరు మండల నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలో కిడ్నీ వ్యాధి విస్తరించకుండా చర్యలు తీసుకొని ఈ ప్రాంతంలో కిడ్నీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, కృష్ణా జలాల పైపులైన్ పనులు త్వరగా పూర్తి చేసి అప్పటి వరకు అన్ని గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా ప్రతి రోజూ కృష్ణా జలాలను సరఫరా చేయాలని, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహారం అందించి వాళ్ళందరికీ పెన్షన్ ఇవ్వాలని కోరారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఉన్న పెద్దపెద్ద గోతులతో ఉన్న జాతీయ రహదారిని నిర్మాణ పనులు చేపట్టాలని, చీమలపాడు రెవెన్యూ గ్రామంలోని కుమ్మరికుంట గ్రామానికి చెందిన 50 మంది గిరిజన రైతులు సాగుచేసుకుంటున్న భూములను ఆన్‌లైన్ చేయాలని, పాత కొండూరు పెద్ద బీడులో 50 సంవత్సరాల నుండి సాగు

కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న నాయకులు

చేసుకుంటున్న 125 మంది రైతులకు పట్టాలివ్వాలని, తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సిపిఎం నాయకులు కలెక్టర్‌కు, ఎంపి కేశినేని చిన్నికి అందజేసి వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎ.కొండూరు మండల కార్యదర్శి పానెం ఆనందరావు, సిపిఎం నాయ కులు జెట్టి వెంకటేశ్వర రావు, గుగులోతు ప్రశాంత్, బి. గోపాలకష్ట, పాల్గొన్నారు.

డాక్టర్ ఎన్‌టిటిపిఎస్‌లో మాక్ డ్రిల్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతల దష్ట్యా ఏపి జెన్ కో మేనేజింగ్ డైరెక్టర్ కె ఎస్ వి. చక్రధర బాబు వారి సూచనల మేరకు డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రములో సి కాలనీ నందు ఓ అండ్ యమ్ చీఫ్ ఇంజినీర్లు పి.శివ రామాంజనేయులు ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ కార్యక్రమమును చేపట్టారు. కార్యక్రమమును ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనే విధంగా ఉండాలి అని తెలిపారు. విపత్కర పరిస్థితులలో ఏవిధమైన చర్యలు తీసుకోవాలో ఈ మాక్ డ్రిల్ ద్వారా తెలియజేయాలని, ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన ఉండటం వల్ల మనల్ని కాపాడుకోవడమే కాక పక్క వారిని కూడా కాపాడవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమ సంధాన కర్తగా డిప్యూటీ

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సేఫ్టీ యమ్. నాగబాబు వ్యవహరించారు. పర్యవేక్షక ఇంజనీర్లు ప్రత్యేక రక్షణ దళ (ఎస్.పి.ఎఫ్) అసిస్టెంట్ కమెండెంట్ టి. కష్ణమాచారి మరియు వారి సిబ్బంది, ఎగ్జిక్యూటివ్ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు యూనియన్ మరియు అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన ఐఎఫ్‌బి పాయింట్ ప్రారంభం

ప్రజాశక్తి - భవానీపురం : నూతన ఐఎఫ్‌బి పాయింట్ (అధునాతన సాంకేతిక గృహోపకరణాల)ను విజయవాడ భవానిపురం బ్యాంక్ సెంటర్ లో ప్రొప్రైటర్ మేడి వెంకట్రావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభించబడింది. ముఖ్యఅతిథిగా ఐ ఎఫ్ బి ఆంధ్రప్రదేశ్ బ్రాంచ్ హెడ్ కె సుధీర్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి నూతన వ్యాపారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వన్‌టౌన్, భవానిపురం, విద్యాధరపురం, గట్టు వెనక, గొల్లపూడి ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేలా ఐఎఫ్‌బి పాయింట్‌ను ప్రొప్రైటర్ మేడి వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. అధునాతన సాంకేతిక గృహోపకరణాలు (ఫ్రిడ్జ్‌లు, వాషింగ్ మిషన్లు, ఓవెన్లు) మొదలైన గృహోపకరణాల్లో అత్యాధునిక ఉత్పత్తులు సామాన్య

ప్రజలకు అందుబాటులో ఉండేలా లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజినెస్ ఎగ్జిక్యూటివ్ టి.అనిల్, రిటైల్ హెడ్ జాకీర్, కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు సంగీత విభావరి

ప్రజాశక్తి - విజయవాడ :

ఊరూరా జన విజ్ఞానం, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, ఆల్ ఇండియా ఘంటసాల ఘంటసాల చైతన్య వేదిక సోదర సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 13న మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మహాకవి శ్రీశ్రీ సినీ కవి 115వ జయంతి సందర్భంగా రాష్ట్ర రాజధాని విజయవాడ ప్రాంతంలో రాష్ట్ర శ్రీశ్రీ సాహిత్య సదస్సు జరుగుతుందని ఊరూరా జన విజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి, కార్యదర్శి చింతకాయల చిట్టిబాబు సంయుక్తంగా తెలిపారు. ఈ మేరకు వారు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సదస్సులో మహాకవి శ్రీశ్రీ కవితలు, రచనలు, అభ్యుదయ, సామాజిక గేయాలు ఆలపించటం జరుగుతుందన్నారు. 100 శ్రీ శ్రీ సినీ గీతాలతో సినీ సంగీత విభావరి నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర సాహిత్య సదస్సులో రాష్ట్రస్థాయి నవ్యాంధ్ర సాంస్కృతిక చైతన్య ప్రచార కార్యక్రమంలో భాగంగా రాజధాని ప్రాంతం విజయవాడలో, రాష్ట్రంలో శ్రీశ్రీ కళాభిమానులు, శ్రీశ్రీ అభిమానులు పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోట వెంకటేశ్వర రెడ్డి చింతకాయల చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు.

టాలీ ప్రైమ్ 6.0 నూతన వెర్షన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : టాలీ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో టాలీ ప్రైమ్ 6.0 ను ప్రారంభించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ తేజస్ అన్నారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. చిన్న, మధ్య తరహా కంపెనీలకు అను సంధానించబడిన బ్యాంకులతో ఆర్థిక కార్యకలాపాలు సులభతరం చేయడంలో నూతన వెర్షన్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ అధునాతన అప్ డేట్ కంపెనీలు, అకౌంటెంట్లు కోసం బ్యాంకింగ్ సయోధ్య, బ్యాంకింగ్ ఆటోమేషన్ , ఆర్థిక నిర్వహణలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుంది అన్నారు. ఎలెక్ట్రానిక్ ఇన్వాయిస్,ఎలెక్ట్రానిక్ బిల్లుల ఉత్పత్తి, జి ఎస్ టి నెరవేర్పు వంటి అనుసంధాన సేవల పంపిణీలో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

సెర్ప్ సిఇఒను కలిసిన ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల సంఘం నేత

విజయవాడ : గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (సెర్ప్) సిఇఒ వాకాటి కరుణను ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు సోమవారం సెర్ప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సామాజిక అంశాలు, వివిధ డ్వాక్రా సంఘాలు, ఉద్యోగుల సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. గత ప్రభుత్వంలో అన్యాయంగా తొలగించిన ఎంఎస్ సిసిలకు తిరిగి పోస్టింగ్‌లు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యలను పరిష్కరించాలని సిఇఒను కోరారు. సురేష్ బాబు వినతుల పట్ల సిఇఒ వాకాటి కరుణ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు సురేష్ బాబు పేర్కొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న రామచందర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు వి.రామచందర్ సోమవారం శ్రీ కనక దుర్గమ్మను కుటుంబంతో సహ దర్శించుకున్నారు. కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం, చిత్ర పటం ప్రసాదాలను అందించారు.

కొనసాగుతున్న గ్రంథాలయ వేసవి విజ్ఞాన తరగతులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని గ్రేడ్ 1శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా సోమవారం ఉదయం 8 గంటల నుండి విద్యార్థులచే కథలు, పుస్తకాలు చదివించి వారిచే చదివిన కథలు చెప్పించారు. అనంతరం గణిత ఉపాధ్యాయులు దాసు కూడికలు తీసివేయటం, మల్టిప్లికేషన్, జనరల్ మ్యాథ్స్ వారితో చేయించి వివరించారు. విద్యార్థులకు పరుగు పందెం పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద్ బాబు, గ్రంథాలయ అధికారి ఆలేటి ప్రభ, గ్రంథాలయ సిబ్బంది జె.శ్యామల, రమేష్, రాము పాల్గొన్నారు.

వైశాఖ పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వైశాఖ పౌర్ణమి సందర్భంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ సోమవారం జరిగింది. సందర్భంగా ఘాట్ రోడ్డు ఎంట్రన్స్ వద్ద గల కామధేను సన్నిధి నుండి ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ ప్రారంభించారు. వివిధ కళా బృందాల కళా ప్రదర్శనలు, మంగళవాయిద్యాల, వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ గిరి ప్రదక్షిణ కార్యక్రమం సాగింది. ఘాట్ రోడ్ అమ్మవారి గుడి, కుమ్మరి పాలెం సెంటర్, విద్యాధరపురం, పాల ప్యాక్టరీ, చిట్టినగర్, కొత్త పేట, బ్రాహ్మణ వీధి నుండి తిరిగి ఇంద్రకీలాద్రి వరకు గిరి ప్రదక్షిణ కొనసాగింది. భక్తులు విశేషంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

'చల్లపల్లి' ఆశయ సాధనకు కృషి

● సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి నారాయణ రావు 75వ వర్ధంతి ని గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో సిఐటియు కృష్ణాజిల్లా జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరిముల్లా అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుతగా నారాయణరావు చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వై నరసింహారావు ప్రసంగిస్తూ చల్లపల్లి నారాయణరావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం నారాయణరావు, పార్టీ మండల కార్యదర్శి యద్దనపూడి మధు, ఘంటసాల మండలం పార్టీ కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, మండల మహిళా నాయకురాలు నారం శివలీల, పాల్గొన్నారు. అనంతరం వై నరసింహారావు మే 20వ తారీకున దేశవ్యాప్తంగా నిర్వహించు సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను కార్మిక, కర్షకులు ప్రజాసంఘాలు కలిసి జయప్రదం చేయాలని కోరారు.

చల్లపల్లి నారాయణరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వై.నరసింహారావు, తదితరులు

బిపిఇడి, డిపిఇడి
నాల్గో సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబంధించి బీపీఈడీ, డీపీఈడీ నాల్గవ సెమిస్టర్ ఫలితాలను సోమవారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె రాంజీ విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా.పి.వీర బ్రహ్మచారి తెలిపారు. బీపీఈడీ- నాల్గవ సెమిస్టర్ 89 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాయగా 84 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తీర్ణతా శాతం 94.38 అని అన్నారు. అలాగే డీపీఈడీ- నాల్గవ సెమిస్టర్ 63 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాయగా 46 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తీర్ణతా శాతం 73.02 అని తెలిపారు. వీటి పునః మూల్యాంకనం కోసం దరఖాస్తు చేసుకొనేవారు ఈనెల 23వ తేదీలోపు వెబ్సైట్ లో సూచించిన రుసుంను చెల్లించి దరఖాస్తు చేసుకొనవచ్చన్నారు. పునః మూల్యాంకన పూర్తి వివరాలను వెబ్సైట్లో www.kru.ac.in పొందుపరిచామన్నారు.

కాగిత కృష్ణప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న బండి రామకృష్ణ

కాగితకు
బండి రామకృష్ణ కృతజ్ఞతలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్‌ను సోమవారం మచిలీపట్నం జనసేన ఇన్చార్జి బండి రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ కమిటీ చైర్మన్‌గా తనని ఎంపిక చేయడంలో సహకరించినందుకు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి సమక్షంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

కృష్ణాయూనివర్శిటీలో...



పామర్రు మండలంలో...

సేవా నిరతికి స్ఫూర్తి నర్సులు

● కెయు ఉపకులపతి ఆచార్య కె రాంజీ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : సేవా నిరతికి స్ఫూర్తి నర్సులే అని, ఆరోగ్యకరమైన ప్రపంచం నర్సుల వల్లే సాధ్యమని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు. అంతరా జాతీయ నర్సుల దినోత్సవం సందర్భముగా సోమవారం డా. బిఆర్ అంబేద్కర్ అకడమిక్ బ్లాక్ ప్రథమ చికిత్సా కేంద్రంలో కేక్ కట్ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ థెరిస్సా స్ఫూర్తితో మన దేశంలో ఎంతోమంది యువతులు, మహిళలు నర్సింగ్ ఉద్యోగాను ఎంచుకుం టున్నారన్నారు. కేరళ రాష్ట్రం నుండి ఎంతోమంది నర్సింగ్ వత్తిని ఎంచుకొని ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తుండటం ప్రశంసనీ యమన్నారు. తొలుత ప్రథమ చికిత్స కేంద్రంలో నర్స్ గా సేవలు అందిస్తున్న పద్మజను ఉపకులపతి సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు :** అంతర్జాతీయ నర్సుల దినోత్సవం పామ ర్రులో ఘనంగా జరిగింది. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో జరిగిన ఈ కార్యక్రమంలోజిల్లా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఫరీద్ భాషా మాట్లాడుతూ వైద్య సహాయం జరిగే సమయంలో నర్సులు చేస్తున్న సేవలను గుర్తించి వారిని తగిన రీతిగా సన్మానించడం వల్ల సమాజంలో వైద్య సేవల పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవోస్ పామర్రు తాలూకా ఉమెన్ వింగ్స్ అధ్యక్షురాలు, నర్సు అనసూయ, ఉమామహేశ్వరి లను సన్మానించారు. పామర్రు తాలూకా యూనిట్ అధ్యక్షులు నగేష్, కార్యదర్శి రాము, కార్యవర్గ సభ్యుడు ప్రేమ్, పిడివి కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు వీరమాచినేని గంగాధరరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1989-91 సైన్స్, బెస్ట్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని సోమ వారం ఘనంగా నిర్వహించారు. 34ఏళ్ల తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 40 మంది పూర్వ విద్యార్థులు వివిధ రంగాల నుంచి హాజరయ్యారు. ఆనాటి ఉపాధ్యాయులు వీర రాఘవచారి, స్వర్ణలత, సరళా దేవి, కిషోర్ కుమార్, నెహ్రూను దుశ్శాలువాలతో సన్మానిం చారు. అనంతరం విద్యాభ్యాసం చేసే రోజుల్లో వారి వారి అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకుంటూ ఆనంద తీరంలో మునిగితేలారు.

డ్రైనేజీల్లో పూడికతీత పనులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : సిడింబి అగ్రహారంలో డ్రైనేజీ సమస్య పరిష్కారంపై గతంలో స్థానిక మంత్రి కొల్లు రవీంద్రకు ఫిర్యాదు చేయగా సోమవారం మున్సిపల్ అధికారులు జెసిబి తో పూడికతీత పనులు చేపట్టారు. మచిలీపట్నం 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పివి ఫణికుమార్ పర్యవేక్షణలో మున్సిపల్ అధికారులు దగ్గరుండి పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మురాల నాగేంద్రరావు, డివిజన్ సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపి బాలశౌరి

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గూడూరు : మచిలీపట్నం పార్లమెంటు పరిధిలో అభివద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మచిలీపట్నం ఎంపి వి బాలశౌరి తెలిపారు. సోమవారం గూడూరు మండలం లో స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ , డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణతో కలిసి ఆకులుమన్నాడు గ్రామంలో 13.00 లక్షలతో రక్షిత మంచినీటి పథకం ఆధునీకరణ ప్రారంభోత్సవం చేశారు. గూడూరు గ్రామంలో గూడూరు, తుమ్మలపాలెం రోడ్డు లజ్జబండ కాలువ పై వంతెన నిర్మాణానికి 338.41 లక్షల వ్యయంతో నిర్మించనున్న బ్రిడ్జి పనులు శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సమస్యలు ఆయన దష్టికి తీసుకురాగా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కత్తులవానిపాలెం పై వంతెన నిర్మాణం కూడా త్వరలో పూర్తి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పెడన నియోజకవర్గం వర్గాన్ని అభివద్ధి పథంలో ఎంపీ సహకారంతో ముందుకు తీసుకువెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల టిడిపి అధ్యక్షులు పోతన స్వామి, జడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు, జనసేన నాయకులు పంచకర్ల సురేష్, దాసరి ఉమా సాయిరాం, సర్పంచులు లింగం సులోచనా రాణి, మొహమ్మద్ రఫీ,గోపి నాగబాబు పాల్గొన్నారు.

'పది' సప్లమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

మాట్లాడుతున్న డిఆర్ఒ చంద్రశేఖరరావు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 19 నుంచి 28వ తేదీ వరకు 10వ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు మందిరంలో విద్య, వైద్య, ఏపీఎస్ఆర్టీసీ, పోలీసు, పోస్టల్, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 30 పరీక్షా కేంద్రాలలో ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షలు జరుగుతాయని, ఆయా శాఖలు సమన్వయం చేసుకుంటూ పరీక్షల నిర్వహణకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 4,544 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. మే 19వ తేదీన ప్రథమ భాష, 20న ద్వితీయ భాష, 21న ఆంగ్లం, 22న గణితం, 23న భౌతిక శాస్త్రం, 24న జీవశాస్త్రం, 26న సాంఘిక శాస్త్రం, 27న ప్రథమ భాష పేపర్-2 (కాంపోజిట్ కోర్స్), ఓపెన్ స్కూల్ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1, 28న ఓపెన్ స్కూల్ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో బందర్ ఆర్ డి ఓ, కె.స్వాతి, జిల్లా విద్యాశాఖాధికారి పి.వి.జె.రామారావు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, పోలీస్,విద్యుత్,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

లంకమ్మ అమ్మవారి జాతర

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో ఉన్న శ్రీలంకమ్మ అమ్మవారి నెల జాతర మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. గత నెల 12వ తేదీన వార్షిక జాతర జరగగా తిరిగి సోమవారం నెల జాతర జరగడంతో భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. జిల్లా నలుమూలల నుండి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాస్ స్వయంగా పర్యవేక్షిం చారు. ఈ విధమైన అల్లర్లు జరగకుండా డిఎస్పి విద్యాశ్రీ నేత త్వంలో సిఐ యువకుమార్ పర్యవేక్షణలో ఎస్సై శ్రీనివాస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

సిబ్బందిని అభినందిస్తున్న చీఫ్ మేనేజ్ తెనాలి శ్రీనివాసరావు

కొణిజర్ల సొసైటీలో 100 శాతం రుణాల రికవరీ

ప్రజాశక్తి - గంపలగూడెం : కొణిజర్ల పిఏసిఎస్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, 100శాతం రుణాలను రికవరీ సాధించినట్లు కెడిసిసి బ్యాంక్ చీఫ్ మేనేజర్ తెనాలి శ్రీనివాసరావు తెలిపారు. సహకార సంఘ పరిధిలో 1,485 మంది రుణగ్రస్తులకు గానూ 20.04 కోట్లు వసూలు జరిగినట్లు చెప్పారు. ఈ విషయమై వసూలుకు సహకరించిన సంఘ సీఈవో ఎస్.కే.సుభాని, ఇన్‌ఛార్జ్ మల్లాది ఏసోబు,మేనేజర్ సుగ్గల కనకదుర్గ సూపర్వైజర్ ఎ.కొండయ్య ఎన్.వి.సుబ్బారావు తదితరులను అభినందించి సత్కరించారు.

'నెట్టెంకు సముచిత పదవి ఇచ్చి గౌరవించాలి'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :
ఆప్కాఫ్ చైర్మన్ నియామకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు పునరాలోచన చేయాలని జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి ముఖ్య నేతలు కోరారు. పట్టణ సమీపంలోని శుభమస్తు కళ్యాణ మండపంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు కట్టా నరసింహారావు వడ్లమూడి రాంబాబు, చింతల సీతారామయ్య, సిహెచ్.నాగ మల్లేశ్వరరావు, జగ్గయ్యపేట పట్టణ టిడిపి అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు, మాజీ ఎఎంసి చైర్మన్ గింజుపల్లి రమేష్, టిడిపి బిసి సెల్ నాయకుడు తాళ్లూరి వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ నాయకుడు సయ్యద్ అన్వర్ తదితరులు మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురాంకు కెడిసిసి బ్యాంక్ చైర్మన్ పదవి ఇచ్చిప్పుడు ఆప్కాబ్ చైర్మన్‌గా నియమిస్తామని అధిష్టానం హామీ ఇచ్చిందని, ఇప్పుడు మరొకరికి అవకాశం ఇవ్వడంపై వారు తీవ్ర నిరసన తెలిపారు. నెట్టెం రఘురాంకు సముచితమైన పదవిని ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పదవులను వదులుకునేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మన్నే కళావతి, రావూరి శ్రీనివాసరావు, నలజాల రామకష్ణ, రావిరాల రాజు, తాటి రామారావు, కుంచపర్తి నాగేశ్వర రావు, అన్నెపాగ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు చెక్కులు అందజేస్తున్న దృశ్యం

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం శ్రీరాంపురంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను చిన్ని వెంకటేశ్వరరావుకు రూ.38,700, విస్సంపల్లి సుందరావుకు రూ.40350లు సర్పంచ్ శ్రీనివాసరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంబాబు, చావా భాస్కరరావు డేవిడ్, తిరపతిరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

లింగాల బ్రిడ్జికి మరమ్మతులు

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని లింగాల బ్రిడ్జి మరమ్మతులకు చేస్తున్నారు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో కురిసిన వర్షాలకు లింగాల బ్రిడ్జి వరదలకు ధ్వంసం అయింది. దీంతో తాత్కాలికంగా రహదారి ప్రారంభించారు. అయినా రాకపోకలకు అంతరాయం కలగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చిల్లకల్లు నుంచి వైరా, వైరా నుంచి జగ్గయ్యపేట వెళ్లాలంటే ప్రయాణికులు వాహనదారులు వారి ఇబ్బందులు అంతా ఇంతా కాదు. లింగాల బ్రిడ్జి రెండు రాష్ట్రాలకు సరిహద్దులుగా ఉండటంతో దూర ప్రాంతాలైన భద్రాచలం, మణుగూరు, కొత్తగూడెం, పాల్వంచ, ఏలూరు, కాకినాడ, విశాఖపట్నం, ప్రాంతాల నుండి జిప్సం, సున్నం, ఎర్రమట్టి, లోడుతో జగ్గయ్యపేటకు వస్తుంటాయి. జగ్గయ్యపేట నుండి సిమెంటు లోడుతో లారీలు వెళ్తుంటాయి. గత మూడు రోజుల నుండి రహదారి మూసివేయడంతో భారీ వాహనాలు మక్కపేట, పెనుగంచిప్రోలు, వేమవరం, మీదుగా వత్సవాయి వెళ్లాలంటే ఎదురుబదురు వచ్చే వాహనాలకు ఇబ్బంది కలుగుతోంది.

దీంతో ఆర్టీసీ బస్సులు కూడా వెళ్ళటానికి ఇబ్బందులు పడుతున్నాయి. ఆర్‌అండ్‌బి అధికారులు మున్నేరులో ప్రత్యామ్నాయ రహదారిని ఏర్పాటు చేస్తే కనీసం ఆటోలు, కార్లు, బైకులు వెళ్లేలా చేస్తే బాగుంటుందని ప్రయాణికులంటున్నారు. చుట్టూ తిరిగి రావాలంటే నరకయాతన పడుతున్నామంటున్నారు. నెల రోజుల వరకు పడుతుందని అధికారులు చెప్పడంతో వాహన దారులు నిరాశకు గురవుతున్నారు.

ఇంద్రకీలాద్రి మాస్టర్ ప్లాన్ అమలుపై సమీక్ష

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వరులు కొలువైన ఇంద్రకీలాద్రి క్షేత్రం అభివద్ధికి తీసుకోవలసిన చర్యలు, మాస్టర్ ప్లాన్ అమలు గురించి అధికారులతో సోమవారం ఈఓ శీనా నాయక్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ మునిరత్నం రెడ్డి, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ పాల్గొన్నారు. ఆలయంలో జరుగుతున్న అభివద్ధి పనులు , అన్నదానం, ప్రసాదాల పోటు ,ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ పనులు, మౌలిక వసతుల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ మునిరత్నం రెడ్డి, ఈ ఓ శీనా నాయక్ ఇంజనీరింగ్ నిపుణులతో చర్చించి పలు సూచనలు చేశారు. సమావేశంలో సిద్దార్థ కళాశాలల డైరెక్టర్ పాండురంగారావు, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కోటేశ్వరరావు, వైకుంఠరావు, విశ్రాంత ఎస్ఇ ఉదయ్ కుమార్, విశ్రాంత ఈ ఈ నారాయణమూర్తి, డీ సీ పీ చంద్రబోస్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

జనరేటివ్ ఎఐతో విప్లవాత్మక ప్రగతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అధునాతన సాంకేతిక వ్యవస్థలో జనరేటివ్ ఏఐ కీలకమైన పాత్ర పోషిస్తుందని, విప్లవాత్మకమైన ప్రగతికి ఈ సాంకేతిక విధానం ఎంతగానో దోహదపడుతుందని టిసిఎస్ (హైదరాబాదు) టాలెంట్ డవలప్మెంట్ విభాగాధిపతి జె.వి.ఆర్.ఎస్. ప్రసాద్ అన్నారు. కె.బి.ఎన్ కళాశాల, కంప్యూటర్ విభాగం ఆధ్వర్యంలో జనరేటివ్ ఏఐపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా పాల్గొన్న ప్రసాద్ మాట్లాడుతూ వినియోగదారులు అందించే వివిధ రకాల ఇన్‌పుట్‌ల ఆధారంగా కొత్త కంటెంట్‌ను త్వరగా రూపొందించడానికి జనరేటివ్ ఏఐ వీలు కల్పిస్తుందన్నారు. సాంకేతిక పత్రాలను సులభంగా సమీక్షించడంలో, నూతన ఆవిష్కరణలను ప్రతిపాదించడంలో సహాయపడుతుందన్నారు. వైద్య నివేదికల విశ్లేషణ, వ్యాధి గుర్తింపు, చికిత్సా ప్రతిపాదనలు చెయ్యటానికి జనరేటివ్ ఏఐ పరిజ్ఞానం ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. పాఠ్యపుస్తకాల్లో నేర్చుకుంటున్న అంశాలకు ప్రయోగ అనువర్తనాలను విద్యార్థులు సాధన చెయ్యాలన్నారు. ఎస్ కే పి వి వి హిందూ హైస్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ ఏఐ ఆధారిత మార్పులను నిరంతరం అవగాహన చేసుకుంటేనే టెక్నాలజీ రంగంలో ఉన్నతస్థానాలకు చేరుకోవటం సాధ్యమవుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.కృష్ణవేణి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విభాగం కృషిని ప్రశంసిస్తూ, పరిశ్రమ - విద్యా సంస్థల మధ్య అనుసంధానానికి ఇలాంటి ఇంటరాక్టివ్ సెషన్లు ఎంతో ముఖ్యమని వ్యాఖ్యానించారు. వైస్ ప్రిన్సిపల్ పి.ఎల్. రమేష్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, కంప్యూటర్ విభాగాధిపతి పి.రవీంద్ర పాల్గొన్నారు.

జూలైలో టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్ పరీక్షలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : టైపురైటింగ్, షార్ట్ హ్యాండ్ పరీక్షల తేదీలను ప్రకటించినట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు కార్యదర్శి జి.వి.రామచంద్రరావు, సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. షార్ట్ హ్యాండ్ పరీక్షను ఈ ఏడాది జూలై 12, 13వ తేదీలలో, టైప్ రైటింగ్ పరీక్షను, ఈ ఏడాది జూలై 19, 20వ తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను మే నెల చివరి వారంలో జారీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. పూర్తి వివరాలు, పరిక్షలకు సంబంధించిన తాజా సమాచారం కొరకు అభ్యర్ధులు రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు, మంగళగిరి, అధికారిక వెబ్ సైట్ http://apsbtet.ap.gov.in/#!/index/HomeNotificationsను సందర్శించాలని జి.వి.రామచంద్ర రావు కోరారు.

విడదల రజనీపై సిఐ తీరుకు వైసిపి నిరసన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లులో రెండు రోజుల క్రితం మాజీ మంత్రి, బిసి మహిళ నాయకురాలు విడదల రజినిపై సిఐ వ్యవహరించిన తీరును నిరసిస్తూ సోమవారం బీసీ మహిళలతో కలిసి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ విడదల రజిని సిఐ కేసు ఏంటో చెప్పండి అంటూ అడుగుతున్నా పక్కకి తోసేయడం, ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం దారుణం అన్నారు. మహిళ అని కూడా చూడకుండా నడివీధిలో ఇలా అవమానించడం అత్యంత హేయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బూడిద నరసింహారావు, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు కనకాల రమేష్, జిల్లా కార్యదర్శులు మాతంగి నాగబాబు, వేముల మల్లేశ్వరరావు, జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజ్ జున్నీసా - పఠాన్ ఫిరోజ్ ఖాన్, నియోజవర్గ బిసి సెల్ అధ్యక్షులు జవ్వాజి నరసింహారావు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

20న సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - వత్సవాయి : ఈ నెల 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి బి.రాము అన్నారు. ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్.నాగుల్ మీరా టి.ప్రసాదు, జానీ, లాల్ మియా, ముజ్బుర్, గురవయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు, ఏసుపాదం కాసిం తదితరులు పాల్గొన్నారు.

నందిగామ : 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ కోరారు. నందిగామ లో కమ్మవారిపాలెం, రాఘవపురం, పల్లగిరి, గోలమూడి ఆటో స్టాండ్ వర్కర్స్ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సునీల్, రవి, ఇస్సాకు, గోపి, బంకా రమేష్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : మండలంలోని ఆల్ట్రాటెక్, కెసిపి, రాంకో సిమెంట్ కంపెనీలకు, ఫార్మా కంపెనీ, బూదవాడ గ్రామపంచాయతీ కార్యదర్శి, ధర్మవరప్పాడు తండా పంచాయతీ కార్యదర్శి మంగాకు సమ్మె నోటీసులను సిఐటియు నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జగ్గయ్యపేట మండల కార్యదర్శి షేక్.గౌస్‌మియా, మండల నాయకులు రాంప్రసాద్, నాగేశ్వరావు, సైదులు, కష్ణ తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

జగ్గయ్యపేటలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

వత్సవాయిలో...

సకాలంలో అర్జీలు పరిష్కరించాలి : డిఆర్‌ఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : తమ సమస్యలకు పరిష్కారం కోరుతూ మీకోసం కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీలను నిర్ణీత సమయానికి పరిష్కరిం చాలని జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో కెఆర్ఆర్‌సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఆర్డిఓ కే స్వాతి, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్ కుముదిని సింగ్ లతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రస్తుతం అందుకున్న అర్జీలతోపాటు వివిధ శాఖల వద్ద పరిష్కరించాల్సిన గతంలోని కొన్ని అర్జీలు పెండింగ్లో ఉన్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచి ంచారు. జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, డిపిఓ జే అరుణ, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, సిపిఓ భీమరాజు, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

సమస్యలు వింటున్న ఎస్‌పి గంగాధరరావు

పోలీస్‌శాఖ మీకోసంలో 38 ఫిర్యాదులు స్వీకరణ

ప్రజలకు మరింత చేరువగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం (మీ కోసం) నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు స్పష్టం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం మీకోసం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సామాన్య ప్రజలు వారి సమస్యలను పోలీసు వారి దష్టికి తీసుకువస్తే చట్టపరిధిలో పూర్తి విచారణ జరిపి పరిష్కారం అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందన్నారు. మీ కోసం లో మొత్తం 38 ఫిర్యాదులు అందాయని జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండల కేంద్రంలో ఉన్న జయలక్ష్మి సీ ఫుడ్స్ లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. నెలల తరబడి వేతనాలు ఇవ్వడం లేదని కార్మికులు ఆవేదన చెంది సోమవారం తహసీల్దార్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. విషయం తెలిసిన సిఐటియు నాయకత్వం ఫ్యాక్టరీ వద్దకు వెళ్లి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తమకు సకాలంలో యాజమాన్యం జీతాలు చెల్లించడం లేదని, ఫ్యాక్టరీలో మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని, పని ప్రదేశంలో కార్మికులకు ఏదైనా ప్రమాదం సంభవించిన చికిత్స అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియి నాయకులు మాట్లాడుతూ కంపెనీలో కార్మికులపై వేధింపులు అరికట్టాలని, సకాలంలో వేతనాలు వెంటనే చెల్లించాలని, గాయపడిన వారికి యాజమాన్యమే వైద్య సౌకర్యం అందించాలని, సుప్రీంకోర్టు నిర్ణయించిన కనీస వేతనం 26,000 చెల్లించాలని అన్నారు. సిఐటియు జిల్లా జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ కరిముల్లా, మొవ్వ మండల సిఐటియు నాయకులు కొడాలి శ్రీనివాసరావు, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న ఆంజనేయులు

శ్రావణ్‌కుమార్‌ను ఎఫ్‌ఎగా కొనసాగించాలని ధర్నా

ప్రజాశక్తి-గన్నవరం: వేము శ్రావణ్ కుమార్‌ని యఫ్‌ఏగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ముస్తాబాద్ గ్రామంలోని సచివాలయం దగ్గర ఉపాధి కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ వేము శ్రావణ్ కుమార్ ఏతప్పు చేయక పోయినా తీసివేసి రాజకీయ లబ్ధి కోసం వేరే అతనికి తాత్కాలింగా నియమిస్తామని అధికారులు చెప్పడం సరికాదన్నారు. ఉపాధి పనుల్లో రాజకీయాలకు తావు ఇవ్వడం సమంజసం కాదన్నారు. అందరూ సక్రమంగా పనిచేసుకొని ఉపాధి పొందుతున్నారని, వారందరికీ ఎఫ్‌ఏ తగిన విధంగా సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు వాస్తవాలను గమనించి శ్రావణ్ కుమార్‌ని కొనసాగిం చాలని, లేనియెడల ఆందోళన ఉధతం చేస్తామన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాంబాబు, కైలే ఏసుదాసు, బొడ్డు బాలశౌరి, కూరేటి వెంకయ్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

లెదర్ పార్కులను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి : రాష్ట్రంలో మాదిగల అభ్యున్నతికి లెదర్ పార్కుల నిర్మాణం కోసం ప్రభుత్వం వివిధ జిల్లాల్లో కేటాయించిన 742 ఎకరాల భూమి ఉందని, ప్రభుత్వం చొరవ తీసుకొని లెదర్ పార్కుల నిర్మాణం జరపాలని ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు అన్నారు. చర్మకారుల సమస్యలపై రాష్ట్రంలో నాలుగు విడతలుగా రాష్ట్ర పర్యటన ముగించుకున్న బుల్లాను సోమవారం స్థానిక తెనాలి రోడ్డులోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద చర్మకారుల నాయకులు సత్కరించారు. అనంతరం బుల్లా మాట్లాడారు. గత ఏడాది అక్టోబర్ నుండి రాష్ట్రంలో నాలుగు విడతలుగా పర్యటించి ఆయా ప్రాంతాల్లోని చర్మకారుల సమస్యలను, ప్రభుత్వం లెదర్ పార్కులకు కేటాయించిన ప్రభుత్వ భూమికి సంబంధించిన వివరాలతో కూడిన వినతి పత్రాలను ఆయా జిల్లాల కలెక్టర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళతా మన్నారు. రాష్ట్రంలో 19 జిల్లాలలో లెదర్ పార్కుల నిర్మించుటకు ప్రభుత్వం కేటాయించిన 742 ఎకరాల భూమి సిద్ధంగా ఉందన్నారు.

15వ రోజుకు సిహెచ్‌ఒల ధర్నా

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : తమ న్యాయమైన డిమాండ్స్ ప్రభుత్వం పరిష్కరించే వరకు ధర్నా విరమించేది లేదని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగు లతో సమానంగా 23 శాతం వేతన సవరణ చేయాలని ,పని అధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధీకరించాలనే తదితర డిమాండ్స్ తో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద చేస్తున్న శాంతియుత నిరసన కార్యక్రమం సోమవారం 15వ రోజు కి చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు మాట్లాడుతూ తమకి నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలన్నారు. అదేవిధంగా ఎఫ్ఆర్ఎస్ నుండి సి హెచ్ ఓ లకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే గత కొన్ని నెలల గా క్లినిక్ అద్దె బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక పోవడంతో తమ వేతనాల నుండి చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి వెంటనే అద్దె బకాయిలు చెల్లించి క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఆరు సంవత్సరాల సర్వీస్ పూర్తయిన తర్వాత రెగ్యులర్ చేయాల్సి ఉండగా, అలా చేయకపోగా తమకిస్తున్న అలవెన్సను కూడా ప్రభుత్వం కోత పెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పి. ఝాన్సీ పి నాగబాబు, మణికంఠ, మాధురి,శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం గాంధీ చౌక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ ఆధ్వ ర్యంలో మజ్జిగ వితరణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ప్రచండ భానుడి ఉగ్రరూపంతో అల్లాడిపోతున్న ప్రజలు దాహార్తి తీర్చాలనే ఉద్దేశంతో దాతలు కీర్తిశేషులు కర్రా ఝాన్సీ లక్ష్మీబాయి జ్ఞాపకార్థం అమె భర్త ఉపాధ్యాయలు కర్రా వరప్రసాద్ మజ్జిగ పంపిణీ చేయటకు ముందుకు వచ్చారు. మజ్జిగ పంపిణీ చేసిన దాత కర్రా వరప్రసాద్‌ను మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ధన్యవాదాలు తెలియజేశారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ అధ్యక్షులు మ డుపల్లి బాలకష్ణ మూర్తి, సంయుక్త కార్యదర్శి వీసం ప్రసాదరావు, సభ్యులు గన్నే వెంకట్రావు, వడ్లమూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

160వ రోజుకు ఎసిసి ఫ్యాక్టరీ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి : ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం చేస్తున్న రిలే దీక్షలు సోమవారం నాటికి 160 రోజులకు చేరుకున్నాయి. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకవర్గాలు కనీసం న్యాయస్థానాల తీర్పులకైనా విలువ నివ్వాలని కోరారు. కోర్టు ఉత్తర్వులను ప్రభుత్వ అధికారులైన అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆ దిశగా చర్యలు గైకొనాలని, లేనట్లయితే న్యాయమూర్తుల ముందు నిలబడాలి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం.గురవయ్య, ఎస్.కె.సుభాని, ఎం.డి .ఇస్మాయిల్, కె.అగ్గయ్య, వై.రమాదేవి, టి.దుర్గా భవాని, ఎం.శివకుమారి, ఈ. శారమ్మ, పి.ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

పల్లా జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు అవనిగడ్డలోని నియోజకవర్గ పార్టీ కార్యా లయంలో నిర్వహించారు. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వ రరావు నేతత్వంలో సోమవారం అవనిగడ్డ మండలానికి చెందిన పలువురు పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. టిడిపి పార్టీ సీనియర్ నేతలు మండలి రామ్మోహన్ రావు, పర్చూరు దుర్గా ప్రసాద్, బండే రాఘవ, మెగా వత్తు గోపి పాల్గొన్నారు

బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరు డైట్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులలో నూతనంగా 10 మంది స్కూల్ టీచర్లను లను డిప్యుటేషన్ పై నియమిస్తూ జిల్లా విద్యా శాఖాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో ముగ్గురు శనివారం డైట్ కళాశాలలో బాధ్యతలు చేపట్టగా మరో ఆరుగురు లెక్చరర్స్ వీరు రాధా కష్ణ (ఫిలాసఫీ), రాంప్రసాద్ (గణితం), డా మోహన రావు (గణితం), శ్రీనివాస్ (సైన్స్), శివ పార్వతి (సైన్స్), వేణుగోపాల్ (తెలుగు), వెంకట సుబ్బా లక్ష్మి (ఇంగ్లీష్), జోజి బాబు (ఇంగ్లీష్) మరియు లక్ష్మి నాంచారమ్మ (సైకాలజీ) సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డైట్ సీనియర్ అధ్యాపకులు డాక్టర్ పి వినయ కుమార్ నూతనంగా చేరిన అధ్యాపకులకు తగు సూచనలు చేశారు.

లక్ష్మీనారాయణ స్వామి కల్యాణం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కౌతవరం శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ దేవస్థానం, శ్రీ గంగా పార్వతీ సమేత గౌతమేశ్వరాలయం, గుడ్లవల్లేరు శ్రీ రుక్మిణీ, సత్యభామా సమేత వేణుగోపాల స్వామివారి ఆలయాల వార్షికోత్సవ వేడుకలు సోమవారం కొనసాగాయి. ఈ వార్షికోత్సవాల్లో భాగంగా స్వామివార్లకు కల్యాణం వేద పండితులు ఒనరించారు. అలాగే బిందె తీర్థం, నిత్య అర్చన, బలిహరణ, నిత్య హెూమం, పూర్ణాహుతి వేద మంత్రో చ్చరణ నడుమ నిర్వహించారు. అలాగే వెణుతురుమిల్లి శ్రీ రామలింగేశ్వర స్వామివారి ఆలయం, శ్రీ కోదండ రామస్వామివారి ఆలయాల ఉత్సవాల్లో భాగంగా తీర్థపు బిందె, నిత్యోపాసన కార్యక్రమాలను వేద పండితులు చేపట్టారు.

ఎల్‌బిఆర్‌సిఇ రీసెర్చ్ సెంటర్‌కు జెఎన్‌టియు గుర్తింపు

ప్రజాశక్తి - మైలవరం : స్థానికలక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల రీసెర్చ్ సెంటర్‌కు జెఎన్‌టియుకె కాకినాడ గుర్తింపు లభించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జెఎన్‌టియు కె కాకినాడ యూనివర్సిటీ ఈసీఈ, సిఎస్‌ఈ, ఈఈఈ, ఎంఈకి చెందిన ప్రతినిధుల బృందం స్థానిక లకిరెడ్డి బాల్రెడ్డి కళాశాలలో ఆయా విభాగాలను సందర్శించి పరిశోధన చేయటానికి అనుభవజ్ఞులైన అధ్యాపకులు, మౌలిక సదుపాయాలు, లేబరేటరీ ఉన్నాయని పిహెచ్‌డి చేసే విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని వీటిని పరిశీలించిన బృందం సంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో రీసెర్చ్ సెంటర్ గుర్తింపును రెండు సంవత్సరాలు పొడిగించినట్లు తెలిపారు. ఈ రీసెర్చ్, సెంటర్‌ను ఉపయోగించుకొని అధ్యాపకులు విద్యార్థులు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపల్ అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ విభాగాధిపతులను కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ రమేష్ రెడ్డి, తదితరులు అభినందించారు.

కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపి కేశినేని, ఎంఎల్‌ఎలు

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం : ఎంపి

ప్రజాశక్తి - మైలవరం : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు లంక లితీష్ ఆధ్వర్యంలో స్థానిక లకిరెడ్డి హనీమిరెడ్డి క్రీడా ప్రాంగణంలో వసంత సమ్మర్ ఉమ్మడి కృష్ణాజిల్లా కబడ్డీ పోటీలను సోమవారం సాయంత్రం స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, కొలికపూడి శ్రీనివాస్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి స్పోర్ట్స్ సిటీలో అన్ని క్రీడలకు సమశిత స్థానం ఉంటుందన్నారు. రాబోయే కాలంలో మైలవరం నియోజకవర్గ ఆంధ్రప్రదేశ్ క్రీడలకు ప్రాంగణం కానున్నదని అన్నారు. జిల్లాలోని ఏడు నియోజక వర్గాల్లో ఒక్కో నియోజకవర్గంలో ఒక్కొక్క క్రీడా పోటీలు నిర్వహించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పాత్రికేయుల సంఘీభావ ర్యాలీ

ప్రజాశక్తి - మైలవరం : ముష్కరుల బారి నుంచి దేశాన్ని కాపాడేందుకు భారత సైనికులు చేస్తున్న పోరాటాన్ని అభినందిస్తూ వారికి మద్దతుగా సోమవారం మైలవరంలో పలువురు పాత్రికేయులు సంఘీభావ ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో సైనికులు చేస్తున్న పోరాటం మరువలేనిదన్నారు. యావత్ భారతదేశం సైనికులకు మద్దతుగా ఉండాలన్నారు. దేశ సరిహద్దుల్లో ప్రాణాలు కోల్పోయిన వీర జవానులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అనురాధ, సర్పంచ్ మంజు భార్గవి, ఎంపిపి లక్ష్మీ ప్రసన్న రాణి, మదర్ థెరిసా ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధా, ఇఓ రఫీ, ఎల్‌బిఆర్‌సిఇ ప్రిన్సిపల్ అప్పారావు, సీనియర్ పాత్రికేయులు వెంకటరావు, చైతన్య, జబ్బార్, వైడిపి రెడ్డి, ఎల్బి ఆర్‌సిఇ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ విద్యార్థులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ పాత్రికేయులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న పాత్రికేయులు

నర్సింగ్ వృత్తి పవిత్రమైనది : మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : చిత్తశుద్ధి, కరుణ, సానుభూతి, మానవత్వం, అంకితభావాలు కలగలిపితేనే నర్సులు అని, ఈ వృత్తిని ఎంచుకున్నందుకు అభినందనలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని సోమవారం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ నర్సెస్, మిడ్‌వైవ్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి చాలా పవిత్రమైందని, సేవా భావంతో పనిచేస్తేనే ఆ వృత్తికి న్యాయం చేయగలరని అన్నారు. దేశ రక్షణకు సరిహద్దుల్లో సైనికులు ఏవిధంగా పాటుపడతారో నర్సులు కూడా ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు తమ సేవలను ఆవిధంగానే అందిస్తున్నారన్నారు. నర్సుల సేవలు అనితర సాధ్యమైనవని, నర్సులు సంపదను సష్టిస్తారని దానికి కారణం మనిషి ఆరోగ్యాన్ని సంరక్షించి వారి జీవిత కాలం పెరగడటమేనన్నారు. ముందుగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్ర పటానికి మంత్రి సత్యకుమార్ యాదవ్, అధికారులు పూలమాలలేశారు. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ డి.ఎస్.వి.ఎల్. నర్సింహమ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (అకడమిక్) డాక్టర్ రఘునందనరావు, ఆంధ్రప్రదేశ్ నర్సెస్ అండ్ మిడ్ వైవ్స్ కౌన్సిల్ రిజిస్ట్రార్ కే. సుశీల, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డి.వెంకటేశ్వరరావు, ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మాజీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జెనీ కెంప్, డిప్యూటీ డైరెక్టర్ (నర్సింగ్) ఎస్.జ్యోతి, నర్సింగ్ కళాశాలల విద్యార్థినులు తదితరలు పాల్గొన్నారు. మంత్రి నుండి అవార్డు అందుకున్న వారిలో విశాఖపట్నం ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సత్యవల్లి, విశాఖపట్నం అమెరికన్ ఎన్‌ఆర్‌ఐ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సిబా ఫ్రాన్సిస్, రేణిగుంట పిహెచ్‌సి ఎంపిహెచ్‌డబ్ల్యు పి.రోహిణి, జంగారెడ్డిగూడెం ఎస్‌ఎంఎస్ ఏరియా ఆసుపత్రి స్టాఫ్ నర్సు మేడిడి నిరీక్షణ కుమారి, తిరుపతి పద్మావతి నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.గంగాభవాని ఉన్నారు.

కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

తిరువూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

అర్జీలు స్వీకరించిన కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - తిరువూరు : విజయవాడలో నిర్వహించే ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కార వేదికలో తిరువూరు డివిజన్ నుండి సమస్యలు ఎక్కువగా వస్తుండటంతో తిరువూరులో ఈ ప్రజావేదిక నిర్వహించాల్సి వచ్చిందని కలెక్టర్ లక్ష్మీ శ అన్నారు. తిరువూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సోమవారం ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కార వేదిక జరిగింది. కలెక్టర్‌తో పాటు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావు, ఆర్గానిక్ ప్రొడక్ట్ అథారిటీ సర్టిఫికెట్ రాష్ట్ర చైర్మన్ శావల దేవదత్తు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, ఆర్డీవో మాధవి తదితర జిల్లా అధికారుల సమక్షంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధిలో అధికారుల భాగస్వామ్యం అత్యంత కీలకమన్నారు. ప్రజలకు పారదర్శకమైన సేవలందించాలని డివిజన్ మండల స్థాయి అధికారులను ఆదేశించారు. మండల స్థాయి ప్రజా వేదికలో వచ్చిన అర్జీలు పరిష్కారం కావడం లేదని జిల్లా స్థాయి ప్రజావేదికలో ఫిర్యాదు చేస్తున్నారని తమ వరకూ ఎందుకు రావాల్సి వస్తుందని అధికారులను ప్రశ్నించారు. అర్జీల పరిష్కారంలో సంతృప్తి స్థాయిని పెంచాలన్నారు. సమస్యను పరిష్కరించాలనే నిబద్ధత అధికారుల్లో ఉండాలన్నారు. నాణ్యతతో సమస్యను పరిష్కరించినప్పుడే కార్యక్రమానికి సార్థకత లభిస్తుందన్నారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం చూపితే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దని, ఫిర్యాదు వస్తే చర్యలు తప్పవని కలెక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు. మొత్తం 283 అర్జీలు స్వీకరించగా వీటిలో తిరువూరు మండలానికి చెందినవి 146, రెడ్డిగూడెం మండలం నుంచి 7, ఎ.కొండూరు మండలం నుంచి 38, విస్సన్నపేట మండలం నుంచి 47, గంపలగూడెం మండలం నుంచి 45 అర్జీలు వచ్చాయని కలెక్టర్ విలేకరులకు వివరించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ ఏఎన్‌వీ నాంచారావు, ఎసిపి ఎ.వెంకటేశ్వరరావు, తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు, విస్సన్నపేట మండల తహశీల్దార్లు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

మాన్యం భూములను నిషేధం నుండి మినహాయించండి- తిరువూరు శాంతినగర్, అశోక్ నగర్, సుగాలి కాలనీ, తదితర ప్రాంతాలో మాన్యం స్థలాలకు రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా అమల్లో ఉన్న నిషేధాన్ని ఎత్తివేసి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించాలని సిపిఎం నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఎం నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, మేకల నాగేంద్రప్రసాద్, పంతంగి శ్రీనివాసరావులు బలగాని వెంకటేశ్వరరావు, ఆకుల రవి కలెక్టర్ లక్ష్మిశని కలిసి మాన్యం స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకొని జీవిస్తున్న సామాన్య ప్రజలు అవసరాలకు అమ్ముకోవడానికి నిషేధం అడ్డంకిగా ఉందని, నిషేధిత జాబితాల్లో నుండి మాన్యం భూములను తప్పించి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనితో పాటు టిడ్కో ఇళ్లను పూర్తిచేసి తక్షణమే లబ్ధిదారులకు ఇవ్వాలని, తిరువూరు పట్టణంలో ప్రతిరోజు మంచినీరు అందించాలని, కృష్ణా జలాల సరఫరా పైప్‌లైన్ నిర్మాణం కోసం సిమెంట్ రోడ్లు పగలకొట్టారని, ఆ రోడ్లకు మరమ్మతులు చేయించాలని, తిరువూరు పట్టణంలో సుందరి కాలనీ, భగత్ సింగ్ కాలనీ, కొత్త కాలనీ, తంగేళ్ల బీడు, సాయి రాఘవ, కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరారు. తిరువూరు పట్టణంలో కిడ్నీ ఆసు పత్రి ఏర్పాటు చేయాలని, గంపలగూడెంలో కట్టలేరుపై ఐలెవల్ బ్రిడ్జి నిర్మించాలని, రామ చంద్రాపురంలో జాతీయ రహదారి నిర్మించాలని తదితర డిమాండ్లతో కలెక్టర్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు.

కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న నాయకులు

పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఉపకార వేతనాలు

స్కాలర్షిప్ అందుకుంటున్న విద్యార్థులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు దాతలు కోటి రూపాయల ఉపకార వేతనాలు పంపిణీ చేయడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అక్కడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ షేక్ సులేమాన్ ప్రశంసించారు. వేద విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆయన పేర్కొన్నారు....కాలేజ్ మెంటార్ ఆధ్వర్యంలో మొట్టమొదటి స్కాలర్ షిప్ ఫెయిర్‌ను విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్‌లో సోమవారం ఏర్పాటు చేసారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో టెస్ట్ నిర్వహించి ఉత్తమప్రతిభ చూపిన విద్యార్థులకు సుమారు కోటి రూపాయల మేర స్కాలర్ షిప్‌లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అక్కడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ షేక్ సులేమాన్ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేసి అనంతరం ప్రసంగించారు. ఇంటర్ తరువాత అనేక ఉపాధి అవకాశాల కోర్సులు కూడా ఉన్నాయని తెలిపారు. అనంతరం ఆదిత్య యూనివర్సిటీ వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిసారిగా పెద్ద మొత్తంలో స్కాలర్ షిప్‌లు అందజేస్తున్నారని కాలేజ్ మెంటార్ సంస్థను అభినందించారు. కాలేజ్ మెంటార్ సంస్థ కో- ఫౌండర్ కృష్ణ గోళ్లమూడి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి, సూర్యవంశీలతో కలిసి స్టార్ట్ అప్ కంపెనీ ప్రారంభించి కాలేజ్ మెంటార్ అప్లికేషన్ రూపొందించామని వెల్లడించారు. ఈ యాప్ ద్వారా 8వ తరగతి నుండి 12వ తరగతి విద్యార్థులకు కావాల్సిన విద్యాపరమైన అంశాలు, కాలేజెస్, కెరీర్, ప్రొఫైల్స్, ఇన్ఫర్మేషన్‌ను ఈ అప్ ద్వారా తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. కాలేజ్ మెంటార్ ద్వారా కళాశాల మార్గదర్శకత్వం, కెరియర్ గైడెన్స్, ప్రస్తుత జనరేషన్ కు తగ్గట్టుగా రూపొందించామని పేర్కొన్నారు. విద్యార్థులకు స్కిల్స్‌కు తగ్గట్టుగా ఏ కోర్స్ బెస్ట్ అనేది తెలియాచేసి వారికీ మంచి కెరియర్ అందిచడమే తమ లక్ష్యమని వెల్లడించారు.

గెలాక్సీ స్మార్ట్‌ఫోన్లపై ప్రత్యేక ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ పరిమిత-కాల ఆఫర్‌లో భాగంగా ఎంపిక చేసిన గెలాక్సీ ఎ,ఎం,ఎఫ్ సిరీస్ స్మార్ట్‌ఫోన్లపై అద్భుతమైన తగ్గింపులను అందిస్తుందని సంస్థ ఇన్చార్జి జె.కరుణ ఒక ప్రకటనలో తెలిపారు. వాస్తవ ధర రూ.42999గా ఉన్న గెలాక్సీ ఏ55 5జి, ఈ నెల 10 నుండి రూ.26999కి అందుబాటులో ఉందనుందని తెలిపారు. గెలాక్సీ ఏ 35 5జి ఇప్పుడు కేవలం రూ.19999కే అందుబాటులో ఉంటుందన్నారు. గెలాక్సీ ఎం 16 5జి, గెలాక్సీ ఎఫ్16 5జి, గెలాక్సీ ఎం 06 5జి, గెలాక్సీ ఎఫ్ 06 5జి కూడా గొప్ప తగ్గింపు ధరల్లో లభ్యమవుతాయని తెలిపారు. వివరాలకు నగరంలోని అన్ని ఎలెక్ట్రానిక్ షోరూంలో గాని లేదా సామ్‌సంగ్ షోరూంలో గాని సంప్రదించొచ్చని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.